అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 15 జూలై 2025 పేజీలు : 04



# శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద రూ.3.83 కోట్ల నిధులు విడుదల

**ప్రభుత్వం నుంచి ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ అకౌంట్ లో డబ్బులు జమ కార్మికులు వెంటనే మంగళవారం నుంచి విధుల్లోకి రావాలి.. విధుల్లోకి రాకపోతే ఎస్మా చట్టం ప్రయోగించి చర్యలు తీసుకుంటాం : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం, జులై 14 (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా లో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద రూ.3.83 కోట్ల నిధులు విడుదల కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకంపై ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద 3.83 కోట్ల రూపాయల డబ్బులు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ అకౌంట్ లో జమ కావడం జరిగిందన్నారు. వేతనాలు లేకపోవడం వల్ల ఏప్రిల్ 6వ తేదీ నుంచి కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరిగిందన్నారు. కార్మికుల జీతాలు పిఎఫ్ చెల్లింపు కోసం ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం ద్వారా డబ్బులు విడుదలకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రోజు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ శివారెడ్డి అకౌంట్లోకి సి.ఎఫ్.ఎం.ఎస్ ద్వారా డబ్బులు ప్రభుత్వం నుంచి చెల్లింపు చేయడం జరిగిందని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్ కింద పని చేసే కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. అలాగే కళ్యాణదుర్గం, రాయదుర్గం బ్రాంచ్ లకు సంబంధించి మార్చి వరకు జీతాలు ఇవ్వడం జరిగిందని, 2023-24 సంబంధించి ఎస్ఆర్ ఇన్ ఫ్రా వారు కార్మికులకు 16 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లించాలని, ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పీఎఫ్ బకాయిలు చెల్లించేందుకు వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు .ప్రభుత్వం నుంచి డబ్బులు రావడంతో కార్మికులు వెంటనే మంగళవారం నుంచి విధుల్లోకి రావాలని, కార్మికులు విధుల్లోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొంతమంది కార్మికుల విధుల్లోకి వచ్చారని, మరికొంతమంది విధుల్లోకి రాలేదని, కార్మికులు విధుల్లోకి రాకపోతే ఎస్మా చట్టం ప్రయోగించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కింద ముగ్గురు కాంట్రాక్టర్లకు 16 కోట్ల రూపాయల డబ్బులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.డబ్ల్యు.ఎస్ డిఈ శిరీష, కార్యాలయం ఎస్ఈ పిఏ రామారావు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో టెన్షన్.. టెన్షన్...

- నేడు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో వైసీపీ సమావేశం
- సమావేశానికి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ?
- పెద్దారెడ్డి తాడిపత్రికు వస్తే అడ్డుకోవాలని జెసి వర్గీయులు సన్నాహాలు - చార్టెడ్ ఫ్లైట్లో వచ్చిన జేసీ ప్రభాకర్‌రెడ్డి
- మళ్లీ పెద్దారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేయనున్నారా? అనుమతి ఇస్తారా??



చార్టెడ్ ఫ్లైట్‌లో హైదరాబాద్‌కి వచ్చిన జెసి ప్రభాకర్ రెడ్డి



పెద్దారెడ్డి ఫైల్ ఫోటో

**అనంతపురం, జులై 14, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించేందుకు వైసీపీ సన్నాహాలు చేస్తోంది.ఈ పరిస్థితుల్లో వైసిపి,టిడిపి వర్గాల మధ్య ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వాతావరణం తాడిపత్రిలో నెలకొంది. అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నియోజకవర్గ స్థాయి సమావేశాలు ముగిసాయి. వైసీపీ సీనియర్ నేత, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, అనంతపురం పార్లమెంటు పరిశీలకులు నరేష్ కుమార్‌రెడ్డి, తదితర నాయకులు అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం చర్యలను, ఏడాది కాలంలో వైఫల్యాలను వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఎండ కడుతూ వస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలో మిగిలిన తాడపత్రి నియోజకవర్గంలో నియోజకవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వైసిపి జిల్లా నేతలతో పాటు, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం తాడపత్రి వెళ్ళడానికి సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో తాడపత్రి నియోజకవర్గ కేంద్రంలో జరిగే వైసీపీ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తదితరులు వెళ్తే పోలీసులు అనుమతి ఇస్తారా? లేక హౌస్ అరెస్ట్ చేస్తారా అన్నది సస్పెన్స్ గా ఉంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తాడపత్రి లోకి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అనుమతించడం రాష్ట్ర హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ వివిధ కారణాలు చెబుతూ పెద్దారెడ్డి తాడపత్రి కి వెళ్లేందుకు జిల్లా ఎస్పీ అనుమతి ఇవ్వడం లేదు. గత నెలలో పోలీసులకు తెలియకుండా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడపత్రికి వెళ్లి తన స్వగృహానికి వెళ్ళినప్పటికీ అనుమతి లేదనే కారణంతో మళ్లీ తాడపత్రి నుంచి పెద్దారెడ్డిని అనంతపురానికి తీసుకొచ్చారు.. ఈ చర్యపట్ల వైసీపీ జిల్లా నేతలు అనంతపురంలో నిరసన వ్యక్తం ఇదిలా ఉండగా వైసీపీ ప్రభుత్వంలో జేసీ కుటుంబాన్ని ఇబ్బందులు పాలు చేయడంతో పాటు అనేక కేసులతో జీడి పాలు చేశారని, జెసి వర్గీయుడు రవీంద్రారెడ్డిని జిల్లా బహిష్కరణ చేశారని తాడపత్రిలో జెసి వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఎట్టి పరిస్థితులను పెద్దారెడ్డిని తాడపత్రిలోకి అడుగుపెట్టనిచ్చే పరిస్థితి లేదని మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి తో పాటు టిడిపి కౌన్సిలర్లు, ఇతర జెసి వర్గీయులు వివిధ రూపాల్లో హెచ్చరికలు చేస్తూనే వస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రోజు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో వైసీపీ సమావేశం నిర్వహిస్తే మాకు అభ్యంతరం లేదని, వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఇతర నాయకులు రావొచ్చని, పెద్దారెడ్డి మాత్రం తాడపత్రి కి రావద్దని , వస్తే అడ్డుకుంటావని జెసి వర్గీయులు బహిరంగంగా చెబుతున్నారు. మహిళా నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఉదయం జెసి నివాసం వద్దకు రావాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో మంగళవారం తాడపత్రి కి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వస్తున్నారని , మళ్లీ గొడవలు జరిగే అవకాశం ఉందని కారణంతోనే విహారయాత్రలో ఉన్న తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి చాప్టర్ ఫ్లైట్ లో సోమవారం హుటా హుటిన హైదరాబాద్ కు చేరుకోవడం, ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కుటుంబ సభ్యులతో కలిసి జెసి ప్రభాకర్ రెడ్డి చార్టెడ్ ఫ్లైట్లో హైదరాబాద్ చేరుకొని అక్కడినుంచి ఈ రోడ్డు మార్గాన తాడపత్రి కి బయలుదేరారు. ఈ నేపథ్యంలో తాడపత్రి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు తాడపత్రి కి వచ్చే అవకాశం ఉండడంతో మంగళవారం జరిగే వైసిపి కార్యకర్తల సమావేశంపై ఉత్కంఠత నెలకొంది.. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి పర్యటనకు పోలీసులు అనుమతిస్తారా లేదా అన్నది తెలియాల్సి ఉంది. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో లబ్ధిదారులకు గత వైసీపీ ప్రభుత్వంలో ఏం మేలు జరిగాయి? ఈ ఏడాది లో కూటం ప్రభుత్వంలో ఏ మేలు జరిగాయి ? అని లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ ద్వారా వైసీపీ వివరించాలని ఆపార్టీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు.. ఈనెల 19వ తేదీలోపు నియోజకవర్గాల్లోనూ, మండలాల్లో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి 20 తేది నుంచి ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటా తిరిగి ప్రజలను కలుసుకోవాలని వైసీపీ సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా నియోజకవర్గం సమన్వయకర్తలను, మండల పార్టీ నాయకులను వైసీపీ రంగం లోకి దింపుతుంది. అందులో భాగంగా అవకాశాన్ని బట్టి జిల్లాలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలు చేయాలని వైసీపీ యోచిస్తున్నట్లు సమాచారం..

# ఘనంగా వికె పార్వతమ్మ అంత్యక్రియలు

**- తరలివచ్చిన వామపక్ష అభిమానులు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు**



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి

**అనంతపురం, జూలై 14, (ప్రభాతవార్త బ్యూరో)**

స్వాతంత్ర సమరయోధులు సిపిఐ అగ్ర నాయకులు గుత్తి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి సతీమణి వీకే పార్వతమ్మ అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం ఇక్కడి హరిచంద్ర ఘాట్‌లో ఆమెకు ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు. వంద సంవత్సరాల రెండు నెలలు పాటు జీవించిన వీకే పార్వతమ్మ పార్టీ శ్రేణులను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని వెన్ను తట్టి ప్రోత్సహించేవారు. వికె దంపతులకు సంతానం లేదు. సంతానం కలిగితే పార్టీకి సేవలు చేయటం కష్టమవుతుంది అన్న భావనతో వారు పిల్లలను వద్దనుకున్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులనే తమ పిల్లలుగా చూశారు. ఇప్పుడు రాష్ట్ర కేంద్ర నాయకత్వంలో సిపిఐ లో ఉన్నవారు అనేకమంది పార్వతమ్మ గారి ఆశీర్వాదాలు పొందిన వారే.

వీకే ఆదినారాయణ రెడ్డి గారు తన జీవితాంతం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం రాయలసీమ జిల్లాలకు సాగునీటి కోసం,కృష్ణా జలాలను రాయలసీమ జిల్లాలకు మళ్లించాలని సుదీర్ఘ పోరాటాలు నిర్వహించారు . ముఖ్యంగా 1989 నుండి 1994 వరకు అప్పటి ప్రభుత్వం సాగించిన ప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలను వాపక్ష పార్టీలను విద్యార్థి యువజన సంఘాలను కదిలించి వీరోచిత పోరాటం సాగించారు.ఆ పోరాటంలో శ్రీమతి పార్వతమ్మ ఆయనకు వెన్నంటి నిలిచారు. కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి 1997 జులై 18న మరణించారు. ఈనెల 18న కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి గారి వర్ధంతి ఉన్నది. ఆ వర్ధంతికి పార్వతమ్మ గారు ఉంటారని భావిస్తున్న సమయంలో అంతలోనే తనువు చాలించారు.

**పార్వతమ్మ భౌతిక కాయాన్ని సందర్శించిన ప్రముఖులు**

అనేకమంది ప్రముఖులు సందర్శించి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నేత మాజీ పార్లమెంటు సభ్యులు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్,టీడీపీ సీనియర్ నేత మాజీ ఏ ఐ ఎస్ ఎఫ్ మాజీ నాయకులు ఎద్దుల సుబ్రమణ్యం చౌదరి అలియాస్ గడ్డం సుబ్బు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాకెట్ల వై మధుసూదన్ రెడ్డి, మహాలక్ష్మి టెక్స్టైల్స్ అధినేత వసంత్ కుమార్ జైన్ ,మానవ హక్కుల వేదిక నేత ఎస్ఎం భాష, మానవతా రక్షా దాతల బృందం వ్యవస్థాపకుడు తరిమెల అమర్నాథ్ రెడ్డి, వీకే అజయ్ కుమార్ రెడ్డి, ఎస్కేయూ మాజీ రిజి స్ట్రార్ ముష్టి కోవెల సూర్యనారాయణ,ఎస్కేయూ యూనివర్సిటీ లా డిపార్ట్మెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్వీ పుల్లారెడ్డి, మాజీ నేతలు పాల్యం శ్రీనివాస్ నాయుడు, వీకే రంగారెడ్డి, వేములపాడు మాజీ సర్పంచ్ వీ.కే ప్రదీప్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర నాయకులు జి ఓబులు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప నగర కార్యదర్శి వి రామిరెడ్డి నేతలు సావిత్రమ్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, సీనియర్ నాయకులు డి జగదీష్, చిరుతల మల్లికార్జున, పి నారాయణస్వామి ,బావిగడ్డ రమణయ్య ,మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు యు రామచంద్రారెడ్డి వికె ప్రదీప్ రెడ్డి వికె రాధా బి రామ్మోహన్ ,పి లీలాధర్ ప్రసాద్, పి నాగరాజు సాధనగిరి తిరుపతయ్య, సీనియర్ పాత్రికేయులు తలారి రామాంజనేయులు, ఐక్య ఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర నాయకులు పి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ ఆదేశాలు బేఖాతర్...!

**- నూతన డీటీడబ్ల్యూవోగా శ్రీనివాసరావు నియామకం - ప్రస్తుత డీటీడబ్ల్యూవో రామాంజినేయులు సరెండర్**
**- గత నెల 16న ఉత్తర్వులు జారీ చేసిన ఆ శాఖ డైరెక్టర్ భార్గవి**



నూతన డీటీడబ్ల్యూవో శ్రీనివాసరావు



ప్రస్తుత డీటీడబ్ల్యూవో రామాంజినేయులు

**అనంతపురం న్యూటౌన్, జూలై 14 ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ ఆదేశాలు ఆ శాఖలో అమలు కావడం లేదు. నూతన డీటీడబ్ల్యూవోగా ఎం. శ్రీనివాసరావును నియమిస్తూ...ప్రస్తుత డీటీడబ్ల్యూవో వి.రామాంజినేయులును తన మాతృశాఖకు సరెండర్ చేస్తూ ఆ శాఖ డైరెక్టర్ ఎస్.భార్గవి గత నెల 16న ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఇంత వరకు నూతన డీటీడబ్ల్యూవో జాయిన్ కాలేదు. అదే కారణంతో ప్రస్తుతం డీటీడబ్ల్యూవో కూడా రిలీవ్ కాకపోవడం గమనార్హం.

అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా డీఎల్‌డీవో వి.రామాంజినేయులు డిప్యూటేషన్ పై కొనసాగుతున్నారు. ఆయన డిప్యూటేషన్ కాలం జనవరికే ముగిసింది. అయినా కూడా ఆయన అలాగే కొనసాగుతున్నారు. అందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి ఏటీడబ్ల్యూవోగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాసరావుకు డీటీడబ్ల్యూవోగా అదనపు బాధ్యతలు అప్పగించి అనంతపురం జిల్లాకు బదిలీ చేస్తూ ఆ శాఖ డైరెక్టర్ భార్గవి గత నెల 16న ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత డీటీడబ్ల్యూవో రామాంజినేయులును తన మాతృశాఖ అయిన పంచాయతీ రాజ్ శాఖకు సరెండర్ చేస్తున్నట్లు అదే ఉత్తర్వుల్లో డైరెక్టర్ పేర్కొన్నారు. కానీ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి దాదాపు నెల రోజులు అవుతున్నప్పటికీ నేటికీ నూతన డీటీడబ్ల్యూవోగా జాయిన్ కాకపోవడాన్ని చూస్తే ఆయన డైరెక్టర్ ఆదేశాలను ఏమాత్రం గౌరవిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా నూతన డీటీడబ్ల్యూవో రాలేదనే కారణంతో పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర కార్యాలయానికి సెరెండర్ అయిన ప్రస్తుత డీటీడబ్ల్యూవో కూడా రిలీవ్ కాకుండా అలాగే కొనసాగుతున్నారు. డైరెక్టర్ ఉత్తర్వులు ప్రకారం జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పెట్టి రిలీవ్ కావడానికి అవకాశం ఉన్నప్పటికీ ఆయన కనీసం రిలీవింగ్ కోసం ఫైల్‌ను కూడా పెట్టకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. కనీసం ఇప్పటికైనా ఆ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ స్పందించి నూతన డీటీడబ్ల్యూవో జాయిన్ అయ్యేలా, ప్రస్తుత డీటీడబ్ల్యూవో రిలీవ్ అయ్యేలా చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

**కొత్త డీటీడబ్ల్యూవో వస్తే రిలీవ్ అవుతాను : డీటీడబ్ల్యూవో వి.రామాంజినేయులు**

నూతన డీటీడబ్ల్యూవోగా శ్రీనిసరావును నియమించారు. తనను పంచాయతీ రాజ్ శాఖలో రిపోర్టు చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ భార్గవి గత నెల 16న ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశాను. నూతన డీటీడబ్ల్యూవో వచ్చిన తర్వాత తాను రిలీవ్ అవుతాను.

**తనను రిలీవ్ చేయలేదు: నూతన డీటీడబ్ల్యూవో శ్రీనివాసరావు**

తాను ప్రస్తుతం అల్లూరు సీతారామరాజు జిల్లా అనంతగిరి ఏటీడబ్ల్యూవోగా పనిచేస్తున్నాను. తనకు అనంతపురం జిల్లా డీటీడబ్ల్యూవో (ఎఫ్ఏసీ)గా అదనపు బాధ్యతలు అప్పగించి అక్కడికి బదిలీ చేస్తూ తమ శాఖ డైరెక్టర్ గత నెల ఉత్తర్వులు జారీ చేశారు. తనను ఇక్కడ జిల్లా కలెక్టర్, పీవో ఇంకా రిలీవ్ చేయలేదు. ఒకటి రెండు రోజుల్లో డైరెక్టర్‌ను కలుస్తారు. ఆ తర్వాత అనంతపురం డీటీడబ్ల్యూవోగా ఖచ్చితంగా జాయిన్ అవుతాను.

# బీసీ హాస్టల్ విద్యార్థులకు హెర్బల్ న్యూట్రీషియన్ సప్లిమెంట్లను అందించండి

**- కేంద్ర ఆయుష్ మంత్రికి రాష్ట్ర మంత్రి సవితమ్మ విన్నపం**

**శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్రంలో బీసీ హాస్టల్ విద్యార్థులకు హెర్బల్ న్యూట్రిషన్ సప్లిమెంట్లను అందించాలని కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ విజ్ఞప్తి చేశారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని సవితమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్ లోని విద్యార్థుల ఆరోగ్య అభివృద్ధి కోసం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ ఆరోగ్య బాల ఆయుర్ ఆంధ్ర ఇనిషియేటివ్ పై వినతి పత్రాన్ని కేంద్రమంత్రికి మంత్రి సవితమ్మ సమర్పించారు.ఈ ప్రాజెక్టు కింద పోషకాహార లోపాలతో బాధ పడుతున్న జిల్లాల్లోని బీసీ హాస్టల్లో విద్యార్థులకు ముఖ్యంగా కిషోర్ వయస్సు ,బాలికలకు అశ్వగంధ శతావరి, బ్రహ్మీ,తులసి శంకు పుష్పి, వంటి ఆయుర్వేదిక మూలికలతో తయారైన హెర్బల్ న్యూట్రిషన్ సప్లిమెంటును అందించనున్నారు. ఇది ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ప్రమాణాలకు అనుకూలంగా ఉండి భోజన ప్రణాళికలతో సమన్వయం చేస్తూ ఆరోగ్యపరంగా శాస్త్రీయంగా రూపొందించబడినదని తెలిపారు .ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య లక్ష్యాలు విద్యార్థులు పోషకహార లోపాల నివారణ రోగనిరోధక శక్తి పెంపు మానసిక అభివృద్ధి ఏకాగ్రత మెరుగుదల ఆయుర్వేదం ఆధారిత ఆరోగ్య సంస్కృతి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆయుర్ ఆంధ్ర దృష్టికి అను గుణంగా రాష్ట్రంలోని బీసీ విద్యా ర్థులకు నూతన ఆయుర్వేదం ఆధారిత పోషకఆహారాలను అందించేందుకు ఈ ప్రాజెక్టు కీలమైన అడుగని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ వినతి పట్ల కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి సవితమ్మ తెలిపారు.



కేంద్రమంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ

# గాలి మాటలు వద్దు నీవు తెచ్చిన నిధుల జీఓ లు చూపించు

**- పెద్దలను గౌరవించడం నిజాలు మాట్లాటడం ఇప్పటికైనా నేర్చుకో - ఎమ్మెల్యే దగ్గుపాటి కి మేయర్ మహమ్మద్ వసీం సూచన**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం సిటీ, జులై 14, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గాలి మాటలు కట్టిపెట్టి యేడాదిలో నీవు తెచ్చిన నిధులకు సంభవించిందిన జీఓ లు చూపించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు,బీసీ సెల్ అర్బన్ నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మన్న,కార్పొరేటర్లు, నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో అపద్దాలు,మోసపూరిత హామి లతో అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు యేడాది పాలనలో ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా,ఒక్క అభిరుద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు.అయినా ప్రజలను మభ్యపెట్టేందుకు సుపరిపాలన అంటూ ప్రజల వద్దకు వెళ్తున్నారని విమర్శించారు.అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గతంలో రెండు రోజులు మాత్రమే స్థానికంగా వుండేవారని సుపరిపాలన కార్యక్రమం కోసం ఇప్పుడు 10 రోజులుగా ఉంటున్నారని ఎద్దేవా చేశారు.సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎప్పటి లాగే చెప్పిన అపద్దాలనే చెపుతూ గాలి మాటలు మాట్లాడుతు న్నారని విమర్శించారు. నగరంలో రూ.118 కోట్లతో అభిరుద్ధి చేశాను అని చెపుతున్నారని,ఇందులో రూ.31 కోట్లు జనరల్ ఫండ్స్ పనులు,ఎన్ క్యాప్ నిధులు రూ.15 కోట్లు,రూ.12 కోట్లుతో డంప్ యార్డ్ అభిరుద్ధి పనులు చేసినట్లు అపద్దాలు చెపుతున్నారని ఆరోపించారు.అదే విధంగా రుద్రంపేట రోడ్ నేనే చేశాను,నారాయణ పురం బ్రిడ్జి నేనే నిర్మించా,పంగల్ రోడ్ నుండి బళ్లారి బైపాస్ వరకు ఫోర్ లైన్ రోడ్ టీడీపీ హయాంలోనే మంజూరు అయ్యింది అంటూ గాలి మాటలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.నారాయణపురం బ్రిడ్జి నిర్మాణానికి 15.11.2023న,రుద్రంపేట రోడ్ నిర్మాణానికి 27 07 2021 జీఓ లు విడుదల అయ్యాయని గుర్తించాలన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగర అభిరుద్ధికి సంభందించి విడుదలైన జీఓ ఒక్కటి ఉంటే చూపించమంటే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని,పెద్దలను గౌరవించి నిజాలు మాట్లాటడం ఇప్పటికైనా నేర్చుకోవాలని సూచించారు.వైసీపీ హయాంలో నగరంలో 211 అభిరుద్ధి పనులు మంజూరు చేసి టెండర్లు పిలిస్తే కుట్రరద్దు చేశారు అధికారంలోకి రాగానే ఆ పనులు రద్దు చేశారన్నారు.ఐదేళ్ల వైసీపీ

మిగతా 3లో...

# ఏపిలో అనంతపురం నియోజకవర్గాన్ని నెంబర్-1గా నిలుపుతా

**- హమాలీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**
**- జగన్‌రెడ్డి వ్యవస్థల్ని నాశనం చేసి..పరదాల చాటున తిరిగారు - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందచేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం కలెక్టరేట్, జులై 14 ప్రభాతవార్త**

రానున్న నాలుగేళ్లలో ఆంధ్ర ప్రదేశ్‌లో అనంతపురం నగరాన్ని నెంబర్-1 స్థానంలో నిలుపుతామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 26వ డివిజన్ హమాలీ కాలనీలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యకమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రజల సమస్యలను కూడా తెలుసుకున్నారు. హమాలీ కాలనీలో గత పదేళ్ల నుండి రోడ్డు వేయలేదని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. 2014-19 మధ్య కాలంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారని అప్పటి నుండి ఈ కాలనీ వైపు ఎవరూ చూడలేదన్నారు. కచ్చితంగా రోడ్డు సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో నగరంలో చిన్న డ్రైనేజీ కానీ, రోడ్డు వేసిన పాపాను పోలేదన్నారు.

నగరాన్ని పూర్తిగా అధ్వానంగా మార్చేసా రన్నారు. ఏడాది కాలంలో 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏడాది కాలంలోనే దీనిని గాడిలో పెట్టారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రజల్లోకి వెళ్లాలన్నా పరదాలు కట్టుకొని వెళ్లే వారని విమర్శించారు. ఏపిని దేశం లోనే నెంబర్-1గా నిలిపేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ నాయకులు తమ్మినేని వేణు గోపాల్, కేశవనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి బుగ్గ య్యచౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మొద్దీన్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్, శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ, యాదవ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు నారాయణస్వామి యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, కార్పోరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, మాజీ కార్పోరేటర్ బల్లా పల్లవి, సరళ, బిసి సెల్ నగర అధ్య క్షుడు గోపాల్‌గౌడ్, టిడిపి నా యకులు నెట్టెం బాలకృష్ణ, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



02ATP27_02ATP27.qxd 14-07-2025 PM 10:37 Page 1



## పిజిఆర్ఎస్ కు 10 అర్జీలు


వినతి పత్రం అంది స్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం జూలై 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి 10 అర్జీలు స్వీకరించినట్లు తహసిల్దార్ సుమతి తెలిపారు మండలంలోని ముద్దులాపురం గ్రామానికి చెందిన సుమారు 20 మంది ప్రజలు 1995లో జిల్లా కలెక్టర్ ఊరి పక్కన ఉన్న సర్వేనెంబర్ 336 364 సర్వే నెంబర్లలో వంక పోరంబోకు స్థలం లో మాకు ఇల్లు కట్టుకోవడానికి మాకు కేటాయించిన భూమిని తమకు తెలియకుండా కొందరు పాస్ బుక్ లో నమోదు చేసుకుని మమ్మల్ని అక్కడి నుంచి వెళ్ళిపోవాలని అంటున్నారని గత 30 సంవత్సరాలుగా అక్కడే ఉన్న మాకు న్యాయం చేయాలని తహసిల్దార్ సుమతికి ఫిర్యాదు అందించారు ఈ విషయంపై స్పందించిన తహసిల్దార్ ఆ సర్వే నెంబర్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో కియా ఉద్యోగులకు తీవ్ర గాయాలు

**సాంకేతిక సమస్యలతో ఆసుపత్రి వద్దే ఆగిపోయిన అంబులెన్స్**

**ద్విచక్ర వాహనంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు**

**కంబదూరు, జూలై 14, ప్రభాతవార్త**


ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేస్తున్న దృశ్యం

కంబదూరు మండలం అచ్చంపల్లి గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కియా పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కదిరిదేవరపల్లి , కోట గుడ్డం గ్రామాలకు చెందిన గణేష్ ,చైతన్య, వంశీ అనే ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంలో ఉద్యోగం నిమిత్తం పెనుగొండ లోని కియా పరిశ్రమకు వెళ్తుండగా అచ్చంపల్లి విద్యుత్ సబ్ స్టేసన్ వద్ద కంకరు పరిచిన రోడ్డుమీద ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో తీవ్ర గాయాల పాలయ్యారు. క్షతగాత్రులు 108 కు ఫోన్ చేయగా సాంకేతిక సమస్యలతో అంబులెన్స్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దే ఆగిపోయినట్లు అంబులెన్స్ సిబ్బంది చెప్పినట్లు వారు వెల్లడించారు. దీంతో సమీపంలోని బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ద్విచక్ర వాహనం ద్వారా కంబదూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ప్రమాదంలో గాయపడిన వారిని కళ్యాణదుర్గం కు తరలించినట్లు వైద్యులు తెలిపారు. నూతన రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా చాలా రోజుల నుంచి కంకర పరిచి రోడ్డు పనులు నిలిపివేయడంతో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.


ఆసుపత్రి వద్దే నిలిచిపోయిన అంబులెన్స్

## ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**అమరాపురం జూలై 14 ప్రభాతవార్త**


కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధి లోని తమ్మడేపల్లి గ్రామములోని సువరిపాలన తొలి అడుగు కార్యక్రమం సోమవారం టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, టిడిపి ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక నాయకులుచెరువు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి, పంచాయతీ టిడిపి కన్వీనర్ నాగరాజు, సీనియర్ టిడిపి నాయకుడు జిటి అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ లింగరాజు, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరుల సమక్షంలోనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మండలకన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఏడాదిలో చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను నిరుపేదల కోసం చేపట్టినట్లు వివరించారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమం పేద ప్రజల కోసమే చేపట్టుతున్నట్లు వారు వివరించారు.

## హంద్రీనీవా కాలువ నుండి సాగునీటి విడుదల కొరకు తూము ఏర్పాటు చేయండి

**జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన రైతులు**

**కొత్తచెరువు జూలై 14 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు ,చెన్నె కొత్తపల్లి మండలాలు కి చెందిన చెందిన రైతులు హంద్రీనీవా కాలువ నుండి సాగునీరు విడుదల కొరకు తూము ఏర్పాటుచేసి కృష్ణా జలాలు పంట పొలాలకు అందించాలని వారు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హంద్రీనీవా సుజల స్రవంతి కాలువకు లైనింగ్ పనులు చేపట్టడం జరుగుతున్నది ఈ క్రమంలో గతంలో పోతులకుంట గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు వంగ పేరు నుంచి కాలువల ద్వారా పంట పొలాలకు నీరు సమృద్ధిగా వచ్చేవని అయితే ఇటీవల హంద్రీనీవా కాలువలో లైనింగ్ పనులు చేస్తుండడంతో వాటిని పూర్తిగా మూసి వేయడం జరిగింది వీటి వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు పోతల కుంట గ్రామ సమీపంలో కృష్ణా జలాలు పలు చెక్ డాములు నిండి కనుముక్కల చెరువుకు హంద్రీనీవాజలాలు వెళ్తాయని రైతులు తెలియజేశారు వంగ పేరు పరివాహక సమీప ప్రాంతాల్లో దాదాపు 350 ఎకరాలపైగా వంటలు సాగు విస్తీర్ణం ఉందన్నారు కావున దయవుంచి రైతులకు చెరువుల ఆధారం లేకపోవడంతో వంగపేరుపైనే ఆధారపడుతున్నారు. కావు నదయచేసి హంద్రీనీవా కాల్వకు తూముల ఏర్పాటు చేసి మునుపటిలాగా వంగ పేరుకు సాగు నీటిని విడుదలచేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గుత్తి శ్రీరాములు వంగంపల్లి నాగేంద్ర దాసరి శ్రీరాములు చాకలి సంజీవప్ప గుత్తి బావయ్య శివారెడ్డి వెంకటాద్రి మహేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ వార్డులో చైర్మన్ పర్యటన


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

**హిందూపురం టౌన్ జూలై 14 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీ ఆరవ వార్డు ధరంపురం లో సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ పర్యటించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా వార్డులోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి వాటిని వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక నిధులు కేటాయిస్తూ హిందూపురానికి సహకరిస్తుందని చైర్మన్ అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆలయాల ధర్మకర్తల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

**హిందూపురం జూలై 14 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి నియామకానికి సత్యసాయి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నరసింహరాజు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి తెలిపారు ధర్మకర్తల నియామకానికి కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి గలవారు 20 రోజులలోపు దరఖాస్తులను భర్తీ చేసి సత్యసాయి జిల్లా దేవాదాయ శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. అదేవిధంగా హిందూపురం పట్టణంలోని శ్రీ సూగుర్ ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్తల మండల నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కార్యనిర్వహణాధికారి నరసింహరాజు తెలిపారు. ఆసక్తి గలవారు కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని తెలిపారు.

## వైసిపీ నాయకుల వాఖ్యలను ఖండించిన తలారి ఎర్రిస్వామి

**కంబదూరు, జూలై 14, ప్రభాతవార్త**


మీడియాతో మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నాయకులు తలారి ఎర్రి స్వామి

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పై వైసిపీ మండల కన్వీనర్లు చేసిన వాఖ్యాలను కంబదూరు టిడిపీ సీనియర్ నాయకుడు తలారి ఎర్రిస్వామి ఖండించారు. ఈమేరకు సోమవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం కళ్యాణదుర్గంలో మీడియా సమావేశంలో మాట్లాడిన కంబదూరు మండల వైసీపీ కన్వీనర్ హనుమంతరాయుడు వాఖ్యాలను ఆయన తప్పుబట్టారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు అభివృద్ధి పనులు చేపట్టడం లేదని అసత్య ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది గడవకముందే కంబదూరు మండల కేంద్రంలో రూ. 2 కోట్లకు పైగా వెచ్చించి సిసీ రోడ్లు వేయడం అభివృద్ధికాదా అనిప్రశ్నించారు. అంతేకాకుండా గతప్రభుత్వంలో ఆగిపోయిన పేరూరు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడం మీకు కనిపించడం లేదా అని దుయ్యబట్టారు. కదిరిదేవరపల్లి లో రూ. 45 లక్షల రూపాయలతో కళ్యాణమండపం నిర్మాణం చేపడుతుండటం పట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారనితెలిపారు. ఎమ్మెల్యేసురేంద్రబాబు సొంతనిధులతో ఎంతోమంది విద్యార్థులకు ఉచితంగా డీఎస్సీకోచింగ్ అందించినఘనత రాష్ట్రంలో ఎమ్మెల్యే సురేంద్రబాబుకే దక్కుతుందన్నారు. రూ.50 లక్షల తో కళ్యాణదుర్గం పట్టణంలో నూతన వాల్మీకివిగ్రహం నిర్మాణంకొరకు ఎమ్మెల్యే సురేంద్రబాబు కట్టుబడి ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు పై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మండిపడ్డారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి నాయకులు ఈరన్న పాల్గొన్నారు.

## సుపరి పాలన తొలి అడుగు


ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న తెదేపా నాయకులు

**కనేకల్లు జూలై 14 ప్రభాతవార్త**

కనేకల్లుమండల పరిధిలోని మల్యం గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం మల్యం టీడీపీ బీజేపీ జనసేన. నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు తల్లికి వందనం పడిందా అని అడుగుతూ మహిళలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో తెదేపా బీజేపీ జనసేన నాయకులు. ప్రభాకర్, శరవన గౌడ్, అశోక్ గౌడ్ గాజుల విజయ్,పాటిల్ మహేష్ గౌడ్, చిన్న మాబు, కురుబ వంద్ర, గురుస్వామి, నగేష్, ఆది, యల్లప్ప, వన్నూరుస్వామి, మరెన్న, వన్నప్ప, డీలర్ స్వామి, బోయ వంద్ర తదితరులు పాల్గొన్నారు

## మోకాళ్లపై మున్సిపల్ కార్మికుల నిరసన

**గుత్తి, జూలై 14 ప్రభాతవార్త**

తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య విభాగం కార్మికులు సోమవారం మోకాళ్ళ మీద నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 39వ జిఒను రద్దు చేయాలని, కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, సూర్యనారాయణ, రాజా, మురళి, రాజకుమార్, రవిశంకర్, నరసింహులు, ఆదినారాయణ, నక్కా శేఖర్, సాదిక్, బాబా, మహేష్, నాగరాజు, స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

## జిల్లా కోర్టు కోసం స్థల పరిశీలన జరిపిన జూనియర్ సివిల్ జడ్జి


జిల్లా కోర్టు భవనం కోసం భూములను పరిశీలిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి

**పుట్టపర్తి టౌన్, జూలై 14 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లాలో జిల్లా కోర్టు కాంప్లెక్ సామూహిక భవన నిర్మాణాల నిమిత్తం అవసరమైన స్థలమును సత్వరమే సమకూర్చాలని జూనియర్ సివిల్ జడ్జి ముజీఫ్ పసఫల సయ్యద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి బార్ కు చెందిన న్యాయవాదులు, రెవిన్యూ సిబ్బంది తో కలసి జిల్లా కోర్టు సామూహిక భవనముల కొరకు అనువైన స్థలం కోసం కప్పలబండ పంచాయితీలో పలు చోట్ల భూముల పరిశీలన చేసారు. తహసీల్దార్ కళ్యాణ్ సర్వే సిబ్బంది తో కలసి పారిశ్రామిక వాడకు సమీపం లో మౌళికసదుపాయలు కల్గినభూమిని రెవిన్యూ సిబ్బంది చూపెట్టారు.జిల్లా కోర్టు సామూహిక భవనాలకు 10 నుండి 12 ఎకరాలు భూమి అవసరమని ఆ దిశగా కేటాయింపు వుండాలని జూనియర్ సివిల్ జడ్జి తహసీల్దార్ కళ్యాణ్ కు సూచించారు. వివాదాలకు తావులేని రీతిలో సత్వరమే గుర్తించిన పలు చోట్ల ఏది త్వరితగతిన కేటాయింపుకు వీలవుతుందనే అంశం పై తహసీల్దార్ ను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అయితే దీనిపై సంభందిత శాఖాధికారులు సమ్మతి కోసం మర్దన చేయాల్సి వుంటుందని రెవిన్యూ సిబ్బంది తెలుపగా ఆదిశగా చర్యలకు శ్రీకారం చుట్టాలని తహసీల్దార్ కు సూచించారు.ఈ కార్యక్రమం లో బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు రాజేంద్రప్రసాద్ రెడ్డి,లెక్కల యదుభూషన్,చల్లా చంద్రశేఖర్, భారతి రెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పరిష్కారం చూపండి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్


ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**పుట్టపర్తి (కలెక్టరేట్), జూలై 14, ప్రభాతవార్త**

జిల్లా నలుమూలల నుండి ఎన్నో వ్యయ ప్రయాసలతో సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజల నుండి అందే ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్తో పాటుల డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డిఆర్డిఏ పిడినర్సయ్య, ఆర్డీవోసువర్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్దిత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి93, పెనుకొండ85, ధర్మవరం64, మరియు కదిరి39 వినతులు మొత్తం 281 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం

**-ప్రజా సమస్యలకు ఎర్రజెండా తోడు ఉంటుంది**

**-సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్యయాదవ్**

**లేపాక్షి, జూలై 14 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్

లేపాక్షిలోని పిల్లగుండ్ల సిపిఐ కాలనీలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి శివప్ప అధ్యక్షతన సోమవారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీ ఆధ్వర్యంలో కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారానికి, భూ పోరాటాలకు పార్టీ ఉద్యమాలను చేపట్టడం జరిగిందన్నారు. నిరంతరం ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో పాటు అనుసరిస్తున్న విధానంపై ఎప్పటికప్పుడు మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బాలస్వామి, హిందూపురం పట్టణ అధ్యక్షుడు కనిచెట్టిపల్లి వినోద్‌కుమార్, సోమందేపల్లి మండల కార్యదర్శి రాజగోపాల్, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, మారయ్య, మంజు, గుల్జం, తదితరులు పాల్గొన్నారు.

**మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక :** లేపాక్షి మండల సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా కార్యదర్శిగా గౌతం కుమార్, సహాయక కార్యదర్శిగా నాగరాజు, సహాయ కార్యదర్శిగా వెంకటేశులు, సభ్యులుగా శివప్ప, రామ్మోహన్, గుల్జార్, రోజా, గంగాధర్, గోవిందు, మంజునాథ్, వెంకటేష్, శ్రీరామప్ప, బాలు, నరసింహారెడ్డి, జగదీష్‌లను నియమించారు. అనంతరం అన్ని శాఖలకు సంబంధించిన కమిటీలను కూడా ఏర్పాటు చేశారు.

## ఉన్నత పాఠశాలలో ఆయాలకు ఘన సన్మానం

**గుత్తి, జూలై 14 ప్రభాతవార్త**


సన్మానం చేస్తున్న దృశ్యం

మంచి పనులు అన్నిచోట్ల జరుగుతాయి అయితే, గొప్ప పనులు కొన్నిచోట్ల మాత్రమే జరుగుతాయి, అందుకు నిదర్శనగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఆయాలు చేస్తున్న విధి నిర్వహణ అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సుంకన్న కొనియాడారు. సోమవారం స్థానిక పాఠశాలలో నలుగురు ఆయాలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నైతిక విలువలతో వారు తమ విధులు నిర్వహిస్తూ విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా తరగతి గదులను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా వుంచడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ అయ్యేలా చూడండి

**- న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ డి.దుర్గాకళ్యాణి**

**- న్యాయవాదులు, పోలీసు, ఎక్సైజ్ అధికారులకు అవగాహన**


పోలీసు అధికారులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ డి.దుర్గాకళ్యాణి

**ఉరవకొండ, జూలై 14 ప్రభాతవార్త**

మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ అయ్యేలా అనుకూల వాతావరణాన్ని కల్పించాలని న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థచైర్‌పర్సన్ డి.దుర్గా కళ్యాణి సూచించారు. పట్టణంలోని మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో సోమవారం మధ్యవర్తిత్వం, రాజీపథకంపై న్యాయవాదులు, పోలీస్,ఎక్సైజ్ అధికారులతో వేరువేరుగా అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా న్యాయ మూర్తి డి.దుర్గాకళ్యాణి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అంటే నిష్పక్షపాత, తటస్థ మధ్యవర్తి ద్వారా తగాదాపడే వ్యక్తులు ఐచ్ఛికంగా సహకరించుకొని వివాదాలను పరిష్కరించుకునే ప్రక్రియ అనిఅన్నారు. మధ్యవర్తి తన నిర్ణ యాన్ని కక్షిదారులపై రుద్దకుండా తగాదాపడే వ్యక్తులు తమ తగువులన్నింటినీ పరిష్కరించుకునే ఒక అనుకూల వాతావరణాన్ని కల్పించాల్సి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఖర్చు తగ్గుతుందని సామరస్యపూర్వక పరిష్కారం లభిస్తుందని, కొత్త పరిష్కారాలు, నివారణ మార్గాలను కలుగజేస్తుందన్నారు. కక్షిదారులే నియంత్రణకర్తలుగా ఉంటారని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారమై వ్యాజ్యాలలో న్యాయస్థానానికి చెల్లించిన రుసుము, సెక్షన్ 66-ఎ ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానాల రుసుముల చట్టం కింద తిగిరి చెల్లించబడుతుందన్నారు. మధ్యవర్తిత్వంతో సమయం వృధా కాదని, ఎటువంటి డబ్బుపెట్టుబడి అవసరంఉండదని, వాణిజ్య/వ్యక్తిగత సంబంధాలు చెడిపోవన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులతోపాటు రూరల్ సీఐ మహానంది, ఎక్సైజ్ సీఐ రవిచంద్ర, ఎస్ఐలు నాగుస్వామి, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు, గర్భిణీలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం సక్రమంగా అందించండి

**-ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యుడు కొకుంట్ల రవి**

**ఉరవకొండ, జూలై 14 ప్రభాతవార్త**


ఇందిరానగర్‌లోని 19వ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యుడు కొకుంట్ల రవి దృశ్యాలు



పిల్లలు, గర్భిణీ మహిళలు, కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యుడు కొకుంట్ల రవి సూచించారు. పట్టణంలోని ఇందిరాగర్‌లోగల 19వ అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ఎంతమంది పిల్లలు ఉన్నారు, కోడిగుడ్లు, పాలు సక్రమంగా సరఫరా అవుతున్నాయా వాటిని సక్రమంగా పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. పిల్లలకు ప్రతిరోజూ నిబంధనల మేరకు పౌష్టికాహారాన్ని వండి పెడుతున్నారా తెలుసుకొని రిజిస్టర్, స్టాక్‌ను పరిశీలించారు. కోడిగుడ్లు, పాల ప్యాకెట్లు ఇంకను ఎందుకు పంపిణీ చేయలేదని అంగన్‌వాడీ కార్యకర్తను ప్రశ్నించి వెంటనే పంపిణీ చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రానికి శాశ్విత భవనం లేదని ప్రతి 6 నెలలకు ఒకసారి ఒకచోట నుండి మరొక చోటికి మార్చాల్సి వస్తోందని కార్యకర్త తెలుపగా ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్విత భవనం నిర్మాణానికి కృషి చేస్తామని కొకుంట్ల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఎం.రామాంజినేయులు ఆయన వెంట ఉన్నారు.

## శక్తి యాప్ మీకు ఒక రక్షణ కవచం

**-బెస్ట్ యూనివర్సిటీలో...శక్తి యాప్‌పై బెస్ట్ అవేర్నెస్**

**గోరంట్ల, జూలై 14 ప్రభాతవార్త**


యాప్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ (బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ) ఇటీవల అధికారుల మార్గదర్శకత్వం లో ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి వి.రత్న ఆదేశాల మేరకు గోరంట్ల సిఐ బి.శేఖర్ ఆధ్వర్యంలో పెనుకొండ పోలీస్‌స్టేషన్ నుండి శక్తి బృందం విద్యార్థులు, సిబ్బందికి క్లిష్టమైన అంశాలపై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, ట్రాఫిక్ నియమాలు, పిల్లలపై వేధింపులు, మహిళల భద్రత, సైబర్ నేరాలు వంటి అనేక ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. శక్తి బృందం విద్యార్థులు మరియు సిబ్బందితో నిమగ్నమై, సమాజ స్పృహ మరియు అవగాహనను పెంపొందించింది. ఈ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి, బాధితులకు మద్దతు అందించడానికి అంకితమైన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ యాజమాన్యం శక్తి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## హిందీ పండితుడిని నియమించండి

**హిందూపురం టౌన్ జూలై 14 ప్రభాతవార్త**

హిందూపురం తూముకుంట పారిశ్రామికవాడలోని ప్రాథమిక పాఠశాలలో హిందీ పండితుడిని నియమించాలని సోమవారం పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకుడు బాబావలి గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ పారిశ్రామిక వార్డులో ఇతర రాష్ట్రాల వలస కార్మికుల పిల్లలు చదువుకోలేక ఇబ్బంది పడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని అక్కడ హిందీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, అనుదీప్, మహేష్, నాజీర్, లిఖిత్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

03ATP14_03ATP14.qxd 14-07-2025 PM 11:40 Page 1



# ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాలు అందజేయాలి - ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, జులై 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్‌బిఎన్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కళాశాల ఎదుట బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ.. కరువుకు నిలయమైన అత్యంత వెనుకబడిన జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఎస్ఎస్‌బిఎన్ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ఎయిడెడ్ విద్యాసంస్థగా ఉన్నదని అన్నారు. గత ప్రభుత్వం ఈ కళాశాలను ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధమైతే పెద్ద ఎత్తున విద్యార్థి సంఘం పోరాడి రాష్ట్రంలోనే ఏ ఒక్క విద్యా సంస్థ ప్రైవేటీకరణ కాకుండా ఆపడం జరిగిందని అన్నారు. అయితే అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి లోకేష్ కళాశాలను సందర్శించినప్పుడు ఈ కళాశాలకు మా ప్రభుత్వం అండగా ఉంటుందని, ఏయిడెడ్ కళాశాలల ప్రైవేటీకరణ జరగకుండా చూసుకుంటామని అలాగే ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి విద్యాసంస్థల మాదిరిగానే ఎఈడెడ్ విద్యాసంస్థలను చూస్తామని అన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక విద్యాసంస్థలను నీరుగార్చే విధంగా ప్రవర్తిస్తూ ఎయిడెడ్ అభివృద్ధి ఊసే లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాల వంటివి అమలు జరిపితే ఎయిడెడ్ విద్యాసంస్థలకు మాత్రం అటువంటి సదుపాయాలు లేకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచే స్తున్నారు అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్ ఎస్ బి ఎన్ మరియు ఇతర ఎయిడెడ్ విద్యాసంస్థలకు పాఠ్యపుస్తకాలు మరియు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో గతంలో జరిగిన ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఎయిడెడ్ కళాశాలలో మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాల కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత, ఉపాధ్యక్షుడు తరిమెలగిరి, ఎస్ఎఫ్ఐ నగర నాయకులు విజయ్, సాయి, విజయ్, కిరణ్, జస్వంత్, వరుణ్, బన్నీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిద్దాం

## - దగాపడ్డ తెలుగు ప్రజల పక్షాన పోరాడుతాం - ఓట్లు వేయించుకొని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారు - రైతన్నలకు సుఖీభవ పథకం అందలేదు - సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్

బుక్కరాయసముద్రం, జూలై 14 ప్రభాతవార్త

దగా పడ్డ తెలుగు ప్రజల పక్షాన పోరాడుతాం ప్రజలను ఎలా మోసం చేయాలో ఎలా దగా చేయాలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా లేనిది కూడ ఉన్నట్లు అబూత కల్పన చేయగల మాయాజాలుడు, కూటమి ప్రభుత్వంలో ఆడబిడ్డలకేది రక్షణ, రాష్ట్ర అభివృద్ధిలో మరో పదేళ్ల వెనక్కి, ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడ సంపూర్ణంగా అమలు చేసిన దాఖలాలు లేవని శింగనమల నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం సమీపంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం పై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను వివరించాలన్నారు. తాము అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకోసమే పనిచేస్తామ న్నారు. నట్టేట మునిగిన అన్నదాతలు వైఎస్సార్‌సిపి హయాంలో జగన్మోహ న్‌రెడ్డి ప్రభుత్వం మే నెల చివరి నాటికి భూమి ఉన్న ప్రతి రైతు ఖాతలో రైతుభరోసా పథకం కింద నిధులు జమచేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏటా రూ, 20,000 అన్నదాత సుఖీభవ కింద అందజేస్తామని చెప్పినా అమలు చేయలేదని పథకం పై పాలకుల్లో స్పష్టతలేదన్నారు.

దీంతో అన్నదాతలు అప్పుల్లో మునిగిపోతున్నారు. మహిళ లకు ఉచిత బస్సు, నిరుద్యోగి భృతి, ప్రతి మహిళకు రూ, 1500 చొప్పున అందజేస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను కూడ వివరించాలన్నారు. అధికారం కోసం ప్రజలకు అబద్దపు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కూటమి ప్రభు త్వం లోని ముఖ్య మంత్రి, డిప్యూటీ ముఖ్య మంత్రి ప్రజలను మభ్యపెడుతు న్నారు. ప్రశ్నిం చినవారి పై దాడులు చేసి కేసులు పెడుతున్నారు. కూట మి ప్రభుత్వం ఎంత భయపెట్టినా వైఎస్సార్‌సిపి నాయకు లు కార్యకర్తలు భయ పడరని గుర్తుచేశారు. జగన్మో హన్‌రెడ్డి హయాంలో అనంతపురాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి పై చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు. చెన్నంపల్లి గ్రామంలో వైఎస్సార్‌సిపి కార్యకర్తల పై టీడీపీ నాయకులు దాడిచేస్తే స్థానిక ప్రజా ప్రతినిధులు మొత్తం వైఎస్సార్‌సీపీనే దాడి చేసినట్లు మాట్లడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాం అధ్యక్ష సాకే చంద్ర, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, సిగింల్ విండో మాజీ అధ్యక్షులు పెద్దవెంకటరెడ్డి, వైసీపీ నాయకులు బండ్లపల్లి ప్రతాఫ్‌రడ్డి, పూల నారాయణస్వామి, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి, మాజీ సర్పంచు ఉట్టి కాటమయ్య, ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ వరికూటి కాటమయ్య, నియో జకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు వడియంపేట అంజి, పురుషోత్తం, ముసలన్న, కాల్వ నారాయణ స్వామి, చెరుకూరి ఆది, బుల్లే రాజ, రోటరీ పురం గంగరాజు, నాగరాజు, బయపరెడ్డి, లక్ష్మీనారాయణ, రంగా, అంకే నరేష్, సత్తి తదితి రులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లడుతున్న శైలజనాథ్

# ఇరువెందుల హత్యకేసులో ముద్దాయిలు అరెస్టు

## - మీడియా ముందు ప్రవేశపెట్టిన అనంతపురం రూరల్ డిఎస్పీ టి.వెంకటేషులు

శింగనమల, జులై 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇరువెందుల గ్రామంలో రస్తాకి ముళ్లకంపలు అడ్డం వేసిన దాసరి ప్రభాకర్, అతని కుటుం బ సభ్యులు, మైలే శంకరయ్య, అతని కుటుంబ సభ్యులు గొడవ పడి సదరు గొడవలో శంకరయ్య, అతని కుటుంబ సభ్యులకు రక్తగాయాలై శంకరయ్యను కట్టెలు, రాళ్లతొ కొట్టిన చంపిన కేసులో ముద్దాయిలను అరెస్టు చేశారు. అనంతరం సోమవారం అనంతపురం రూరల్ డిఎస్పీ టి. వెంకటేషులు మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..నింధితులు ఇరువెందుల గ్రామస్తులు దాసరి ప్రభాకర్(32) దాసరి శ్రీనాథ్ (30), దాసరి రమేష్(32), దాసరి శేఖర్ (26), దాసరి నాగేంద్ర (30), దాసరి రామచంద్ర (32), దాసరి శ్రీనివా సులు (42) వీరు ఈ నెల 3వ తేది మధ్యాహ్నం 1 గంట సమయంలో చనిపోయిన శంకరయ్య వరుసకు మనవ రాలైన శ్యామల తన ఇంటి వెనుక ఉన్న దారికి ముళ్లకంపలు అడ్డం వేసిన విషయంలో ముద్దాయి అయిన ప్రభాకర్ భార్య సరస్వతి, అతని తల్లి రత్నమ్మలు సదరు శ్యామలాతో గొడవపడ్డారు. సదరు మధ్యాహ్నం జరిగిన గొడవ గురించి సరస్వతి, రత్నమ్మలు అదే రోజు సాయంత్రం ప్రభాకర్‌కు సుమారు 6 గంటల సమయంలో చెప్పగా ప్రభాకర్ అతని తమ్ముడు, శ్రీనాథ్, అతని బంధువు రమేష్, శేఖర్, నాగేంద్ర, రామచంద్ర, శ్రీనివాసులు, సరస్వతి, రత్నమ్మలతో కలిసి కర్రలు, రాళ్ల తీసుకుని శ్యామల భర్త మల్లికార్జునను వెతుకుతూ శంకరయ్య ఇంటి వద్దకు వెళ్లి మల్లికార్జున ఎక్కడరా అని నారా దుర్భాషలాడు తుం డగా ఆ సమయంలో శంకర య్య, గ్రామంలో పీర్ల పండుగ ఉంది, ఏవైనా సమస్యలుంటే త ర్వాత మాట్లాడుకుందామని సర్ది చెబుతుండగా అంతలోనే ప్రభాకర్, అతని తమ్ముడు శ్రీనా థ్, అతని బంధువులైన రమేష్, శేఖర్, నాగేంద్ర, రామచంద్ర, శ్రీనివాసులు, సరస్వతి, రత్నమ్మలు అందరూ కలిసి శంకరయ్యను, బాలనాగిరెడ్డి, నాగేం ద్రలు అమ్ములన్న, పెద్దరాజులను రాళ్ల, కట్టెలతో కొట్టగా అందులో శంకర య్య తల మీద, శరీరంకు తగిలిన బలమైన రక్తగాయాలకు శంకరయ్య అక్క డికక్కడే చనిపోయినట్లు తెలిపారు. అనంతరం అనంతపురంరూరల్ డిఎస్పీ టి.వెంకటేషులు ఆదేశాల మేరకు శింగనమల సిఐ కౌలుట్లయ్య, ఎస్ఐ విజ య్‌కుమార్, సిబ్బంది న్నిటి దినం అనగ 13వ తేది రాబడిన సమాచారం మేరకు సాయంత్రం సమయంలో శింగనమల మండల నాయినపల్లి క్రాస్ వద్ద పైన తెలిపిన ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.



ముద్దాయిల అరెస్టును చూపుతున్న డిఎస్పీ టి.వెంకటేషులు

# ఆర్డిటిని కాపాడుకోవడమే మన లక్ష్యం కావాలి

## - ఆర్డిటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి

శింగనమల, జులై 14 ప్రభాతవార్త

పేద ప్రజల కల్ప తరువు ఆర్డిటిని కాపాడుకోవడమే మన లక్ష్యంకావాలని ఆర్డిటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు. సోమవారం శింగనమల మండల తహశీల్దారు కార్యాలయం ముందు ఎఫ్‌సిఆర్‌ఏను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ సాకే హరి, కో కన్వీనర్ దండు వారిపల్లి సాకే రాజు, సుగమంచి శ్రీనివాసులులు మాట్లాడుతూ.. ఆర్డిటి జిల్లా నుంచి తరలిపోతూ పేదల బతుకుల్లో చీకట్లు అలుముకుంటాయన్నారు. ఇప్పటికే 4,71,200 ప్రత్యక్షంగా లబ్ది పొందారని, లక్ష దాకా గృహాలు నిర్మించుకోగా, వ్యవసాయ, ఉపాధి, క్రీడా రంగాల్లో ఆర్డిటి చేసిన సేవలు అమోఘం అన్నారు. నిరంతరం పేద ప్రజల మన్ననలు పొందుతున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్థాపించిన ఆర్డిటికి కేంద్రంలో ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ కాకుండా అడ్డుకోవడం చాలా బాదాకరమన్నారు. ప్రభుత్వ పరిపాలనకు ప్రత్యామ్నాయంగా విద్య, వైద్య రంగాలలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి సేవ చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీలను ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి పరచడానికి ఆర్డిటి మరువరానిదన్నారు. ఘన చరిత్ర కలిగిన ఆర్డిటిని కాపాడు కోవడానికి కలిసి కట్టుగా ఐక్య ఉద్యమాలు చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివమూర్తి, పుష్ప, రామాంజినేయులు, శశికళ, శ్యామ్, హను మంతు, నాగేంద్రమ్మ, పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ కన్వీనర్ సాకే హరి

# వాతావరణ భీమా, పసల్ భీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించాలి

## - జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, జులై 14 ప్రభాతవార్త

వాతావరణ భీమా, పసల్ భీమా ప్రీమియంను ఉచితంగా ప్రభుత్వమే భీమా రంగ సంస్థలకు చెల్లించాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శేషారెడ్డికి వారు రైతు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. రైతులు కౌలు దారులు పంటలు సాగు చేయడానికి వడ్డీ వ్యాపార స్తుల వద్ద మైక్రో ఫైనాన్స్ వద్ద అధిక వడ్డీలకు అప్పు చేసి పంటలు సాగు చేస్తున్నారని, ఒక వైపు పిల్లల చదువులు, అనారోగ్య సమస్యలతో నేడు రైతుల పరిస్థితి దుర్భరంగాఉందని కావున ప్రభుత్వం స్పందించి ఈ ఖరీఫ్ సీజన్‌లో వాతావరణ భీమా, పసల్ భీమా ప్రీమియంను స్వయంగా భీమా సంస్థలకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సం ఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, మండల సహాయ కార్యదర్శి చేనేత మధు, వ్యవసాయ కార్మిక మండల కార్యదర్శి మునిస్వామి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, బండి వెంకటరాముడు, రూప్లా నాయక్, జయరామ్‌నాయక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న రైతు సంఘం నేతలు



తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నేతలు

# ఉపాధి హామీ పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం సప్తగిరి సర్కిల్ జులై 14 ప్రభాతవార్త

ఉపాధి హామీ పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం సాయంత్రం ఉపాధి హామీ పథకం పనులు, తదితర అంశాలపై డ్వామా పిడి, ఎంపీడీవోలు, ఏపీడిలు, ఏపీఎంలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద లేబర్ బడ్జెట్, వాటర్ కన్జర్వేషన్ స్ట్రక్చర్స్, జల్ సంజయ్ జన్ భాగీదరి పనులు చేపట్టడంపై దృష్టి సారించాలన్నారు. లేబర్ బడ్జెట్ కు సంబంధించి విడపనకల్లు, వజ్రకరూరు మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని, పురోగతి చూపించాలన్నారు. డైలీ లేబర్ టర్నోవుట్ కి సంబంధించి 83 పంచాయతీలలో ఉపాధి పనులు చేయడం లేదని, ఏ పంచాయతీలో కూడా పనిచేయడం లేదనేది రాకూడదని, అన్ని పంచాయతీలలో పనులు కల్పించాలన్నారు. ఫారంపాండ్స్ కి సంబంధించి మంజూరైనవి గ్రౌండింగ్ చేయించాలని ఆదేశించారు. రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కింద పెండింగ్ ఉన్న పనులు వేగవంతంగా గ్రౌండింగ్ చేయించాలని, గ్రౌండింగ్ అయినవి పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ ఫిట్టింగ్ కు సంబంధించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం లేకుండా ఉపాధి పనులు చేపట్టడంపై ఎంపిడిఓలు, ఏపీడిలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హౌసింగ్ కింద కేటాయించిన ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, హౌసింగ్ పీడి శైలజ, ఆర్.డబ్ల్యు.ఎస్ డిఈ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలి

## - జులై 18న కలెక్టరేట్ దగ్గర ధర్నా - 2003 డీఎస్సీ ఫోరమ్... సంపూర్ణ మద్దతు : ఆపస్

అనంతపురం న్యూటౌన్, జులై 14 ప్రభాతవార్త

2003 డిఎస్సి ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలని ఆప్ నేతలు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఈనెల 18న కలెక్టరేట్ ఎదురుగా ధర్నా చేస్తున్నట్లు వారు పిలుపునిచ్చారు. ఇందకు అన్ని సంఘాలను ఆహ్వానిస్తూ మద్దతు కోసం ఆపస్ సంఘమును కూడా ఆహ్వానించినట్లు తెలిపారు. మరి దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేస్తున్నారు కానీ మన రాష్ట్రంలో దురదృష్టవశాత్తు అమలు కావడం లేదన్నారు.. కావున ప్రభుత్వం స్పందించి మన రాష్ట్రంలో కూడా 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని ఆపస్ జిల్లా శాఖ కోరడమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ సం పూర్ణ మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొని జయప్రదం చేస్తామని, ప్రభుత్వం వెంటనే 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

### తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి నోటీసులు జారీ

#### తాడిపత్రి లో వైసీపీ సభను వాయిదా వేయాలని నోటీసులు

అనంతపురం, జూలై 14 (ప్రభాతవార్త బ్యూరో)

శాంతిభద్రతల దృష్ట్యా మంగళవారం తాడిపత్రి లో వైసీపీ నిర్వహించదలిచిన కార్యక్రమానికి పోలీసుల అనుమతి నిరాకరించినట్లు తెలుస్తోంది. అదే రోజున రెండు పార్టీలు భారీగా సభలు నిర్వహిస్తే శాంతి భద్రతలకు ఆటంకం కలగవచ్చని భావించి వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి కి కార్యక్రమాన్ని వాయిదా వేయాలని తాడపత్రి ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి నోటీసులు జారీ చేశారు. ద్రి నిర్వహించే కార్యక్రమానికి దగ్గరలో రేపు ప్రభుత్వ కార్యక్రమము నకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొననుండటంతో భారీ జనసమ్మేళనం ఉండే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని మరో రెండు రోజులు వాయిదా వేయాలని నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది..

# ఘనంగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి జన్మదిన వేడుకలు



కేక్‌ను కట్ చేసి తినిపిస్తున్న దృశ్యం

కూడేరు, జులై 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని కడదరకుంట గ్రామంలో జన్మించిన గుండారపు శ్రీధర్ చౌదరి, తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, సినీ నిర్మాత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, ఇలా ఎన్నో పదవులు చేపట్టిన శ్రీధర్ చౌదరి జన్మదిన వేడుకలు వారి సొంత గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కూడేరు మండల వ్యాప్తంగా కాక, జిల్లా నలమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు వారి కుటుంబ సభ్యులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కడదరకుంట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు స్నేహితులు బంధుమిత్రులు భారీ కేక్ కట్ చేసి గ్రామంలో స్వీట్లు పంచుకొని ఒక పండుగ వాతావరణం లాగా ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు.

### అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జులై 14 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 2025-26కు గాను వివిధ విభాగాల్లో బోధన గాను అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పద్మశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. చరిత్ర, ఆర్కియాలజీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, బయోటెక్నాలజీ, కామర్స్ అండ్ మేనేజ్మెంట్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పూర్తిగా తాత్కాలికంగా భర్తీ చేసే ఈ పోస్టుల కోసం ఈ నెల 16వ తేదీ నియామక ప్రక్రియ జరుగుతుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఉదయం 10 గంటలకు కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి రూమ్ నెంబర్ 14 లో ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యూజీ సీ నిబంధనలను అనుసరించి భర్తీ ప్రక్రియ జరుగుతుందన్నారు. పీహెచ్ డీ, నెట్, స్లెట్, పీజీ పూర్తి చేసిన వారు హాజరు కావచ్చు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా, విద్యకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకురావాలని సూచించారు.

### మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

#### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే శంకర్



డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు




మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే శంకర్

శింగనమల, జులై 14 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా మత్స్యకారులకు అండగా ఉంటా మని కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్‌చార్జ్ సాకే శంకర్ పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించిన తర్వాత తొలిసారి నియోజకవర్గ కేంద్రంలో ఆయన పర్యటించి మొదట డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విలేకర్ల కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తననునియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు రామ్‌చరణ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, గంగరాజు, నారాయణస్వామి, సంజీవులు, శివారెడ్డి, నరసిం హారెడ్డి, సూరి, ప్రభుదాస్, రామాంజినేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 10, ఇంటర్ విద్యార్థులకు 16న స్పాట్ కౌన్సిలింగ్

అనంతపురం న్యూటౌన్, జులై 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ, గురుకుల విద్యాలయాల్లో 2025-2026 సంవత్సరమునకుగాను 10, ఇంటర్‌లో పరిమిత ఖాళీలకు ఈనెల 16న కురుగుంట పాఠశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునని డిసిఓ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

### జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జులై 14 ప్రభాతవార్త

జిల్లాలో అన్ని యాజమాన్యములకు చెందిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పని చేయుచున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుంచి 2025 సంవత్సరమునకు జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డునకుఎంపిక చేయుటకు దరఖాస్తు తేదీలు పొడగించబడినది. ఉపాధ్యాయులు కనీసం 10 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసి ఉండాలని, దరఖాస్తు చేయుటకు కేంద్ర, విద్యా మంత్రిత్వ శాఖ పొందుపరచిన మార్గదర్శకాలు డిఇఓ బ్లాక్ స్పాట్‌లో పొడగించబడినది. దరఖాస్తు కొరకు సంబంధిత వెబ్ సైట్‌లో చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా సూచించారు.

# గాలి మాటలు వద్దు నీవు తెచ్చిన నిధుల జీఓ లు చూపించు

**( మొదటి పేజీ తరువాయి )** పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో అనంత వెంకటరామిరెడ్డి కృషితో నగరంలో జరిగిన అభిరుద్ధి యేడాది కూటమి పాలనలి జరిగిన అభిరుద్ధి ఏమిటో ప్రజలు గమనించాలని, నేడు కూటమి నేతల ఒత్తిళ్లతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అదే విధంగా ఐదేళ్లలో నగరంలో ప్రశాంతంగా ఉండేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు దౌర్జన్యాలు భూకబ్జాలు అధికం కావడమే కాకుండా స్వంత పార్టీ నేతపై హత్యాయత్నం, రూమ్ ఇవ్వలేదని లాడ్జ్ పై దాడి, బార్ పై దాడి వంటి ఘటనలలో ముఖ్య నాయకుడిపైనే ఆరోపణలు వచ్చాయని, వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధుపై దాడి, జెడ్పి చైర్మన్, మేయర్ ఛాంబర్ లలో దౌర్జన్యంగా ప్రవేశించిన తీరు కూటమి నేతల దౌర్జన్యాలకు నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి వాటికి మేము బయపడమని ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నిస్తూనే ఉంటామని, ధైర్యంగా ప్రజలలోకి వెళ్తామని స్పష్టం చేశారు. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ కూటమి పాలనలో దళితులపై దాడులు అధికమయ్యాయని, దళితుల అసైన్డ్ భూములు రిజిస్టర్ కాకుండా అడ్డుపడుతున్నారని విమర్శించారు. విజయవాడలో వైసీపీ హయాంలో నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ స్మృతివనంను నిర్వీర్యం చేసేలా ప్రవేట్ పరం చేస్తున్నా దళిత హోంమంత్రి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని విమర్శించేదుకే వీరికి పదవులు ఇచ్చినట్లు ఉన్నారని ఆరోపించారు. నగర టీడీపీలోకి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చీమల పుట్టలో పాములా చేరి సంపదపై దృష్టి తప్పా ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. నగర అభిరుద్ధిపై ప్రెస్ క్లబ్ లో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అర్బన్ బీసీ విభాగం అధ్యక్షులు లక్ష్మన్న మాట్లాడుతూ కూటమి నేతలు బీసీ మహిళా జెడ్పి చైర్మన్ పై దాడి చేయడం అప్రజాస్వామికమన్నారు. వైసీపీ హయాంలో చిన్న , చిన్న సందులలో కూడా సిమెంట్ రోడ్లు వేశామని మీరు సుపరిపాలన కార్యక్రమం కోసం నడిచి వెళ్తున్న రోడ్లు కూడా మేము వేయించినవేనన్నారు. మీరు నిర్వహిస్తున్న తొలి అడుగు కార్యక్రమం ఆఖరి అడుగు అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, రహంతుల్లా, కమల్ భూషణ్, శ్రీనివాసులు, సంపంగి రామాంజినేయులు, ఇషాక్, కో అప్షన్ సభ్యులు శంషుద్దీన్, నాయకులు రామచంద్ర, దాదు, రియాజ్, కుళ్లయిస్వామి, మహబూబ్ బాషా , కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

బుక్కరాయసముద్రం జూలై 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ పరిదిలోని రాఘవేంద్రకాలని సమీపంలో ఉన్న తడకలేరు బ్రిడ్జికింద నీటి గుంతలో అనుమాన స్పదంతో వ్యక్తి మృతిచెందాడు, స్థానికులు గమనించి పోలీసులకు సమాచాం అందించారు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు వేసు కున్న జేబిలో ఆధారు కార్డు ఉండడంతో వివరాలను తెలిపారు. మృతుడు దేవరాజ్, బెంగుళూరుకు చెందిన వ్యక్తిగా గుర్తింపు, గత రెండు రోజుల క్రితం చనిపోయి ఉంటాడని, ఇది హత్య, ఆత్మహత్య , ప్రమాద శాత్తువతో జరిగిందా అనే కోనంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్డర్ నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరిలించి పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

### ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లీడర్షిప్ ట్రైనింగ్

అనంతపురం న్యూటౌన్, జులై 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం విజయ భారతి బిఈడి కాలేజీలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లీడర్షిప్ ట్రైనింగ్ నిర్వహించారు. ఇందులో జిల్లా వ్యాప్తంగా 235 మంది ప్రధానోపాధ్యాయులు శిక్షణను తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా నాయకత్వ లక్షణాలను పెంపొందించే విషయమై వివిధ రకాలైన టువంటి అంశాలతో కూడిన శిక్షణ ఉంటుంది ఇది నాలుగు రోజులు పాటు జరుగు తుంది. ఈ శిక్షణకు ప్రారంభానికి సమగ్ర శిక్ష ఎపిసి టి.శైలజ స్టేట్ అబ్జర్వర్ ఫ్రీ బి సురేష్ పాల్గొన్నారు. అలాగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురుప్ర సాద్, ఎంఈఓ లింగా నాయక్, ఎంఈఓ కోర్సు డైరెక్టర్గా వ్యవహరించారు. జిల్లా సమగ్ర శిక్ష ఏఎమ్ఓ వేణుగోపాల్ శిక్షణను పర్యవేక్షిస్తున్నారు.



: ట్రైనింగ్‌లో పాల్గొన్న ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు

### శక్తి యోజనతోమహిళల ఉచిత బస్సు ప్రయాణం సక్సెస్... శక్తి యోజన మహిళలకు మరింత శక్తినిస్తుంది: మేయర్ ముల్లంగి నందీష్

బళ్లారి, జూలై 14 ప్రభాతవార్త

శ్రామిక పేద మహిళలకు ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త హామీ పథకాల్లో ఒకటైన శక్తి యోజన, మహిళలకు మరింత శక్తితో విజయవంతంగా ముందుకు సాగుతోందని మహానగర పాలికె మేయర్ ముల్లంగి నందీష్ అన్నారు. కల్యాణ కర్ణాటక రోడ్డు రవాణా సంస్థ, బళ్లారి డివిజన్ మరియు పంచ్ గ్యారెంటీ పథకాల అమలు కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని సెంట్రల్ బస్ స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన శక్తి యోజన "500 కోట్ల మహిళా ప్రయాణాల వేడుక"ను ఆయన మహిళలకు స్వీట్లు పంపిణీ చేసి ప్రారంభించారు. ప్రభుత్వ హామీ పథకాలలో ఒకటైన శక్తి యోజన కింద ఇప్పటివరకు 500 కోట్ల మంది మహిళలు ప్రయాణించడం సంతోషకరమైన విషయం, ఇది మహిళలకు ప్రోత్సాహాన్ని అందించింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు హామీ పథకాలు విజయవంతంగా అమలు చేయబడి, ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచాయని ఆయన అన్నారు. డాక్టర్ బాబు జగజీవన్‌రామ్ తోలు పరిశ్రమల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ముండరగి నాగరాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వం శక్తి యోజనను విజయవంతంగా అమలు చేసిందని మరియు ఈ పథకం మధ్యతరగతి మహిళలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చిన్న వ్యాపారం మరియు లావాదేవీల కోసం నగరానికి వచ్చినప్పుడు వారి ప్రయాణ ఖర్చులను భరించడంలో సహాయపడిందని మరియు ఈ పథకం వారిపై భారం లేకుండా వారి వ్యాపారాన్ని నిర్వహించడానికి సహాయపడిందని అన్నారు.

# జిల్లా అధ్యక్షుల్ని కలిసిన ఆకుల బాబు

నార్పల జులై 14, ప్రభాత వార్త తెలుగుదేశం పార్టీ జి ల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ని నార్పల మండలం కి చెందిన తెలుగుదేశం పార్టీసీని యర్ నాయకులు ఆకుల ఆంజనే యులు ఆకుల ప్రసాద్, ఆకుల విజయ్ కుమార్ (బాబు) జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా సోమ వారం కలిశారు. ఈ సందర్భంగా నార్పల మండలానికి సంబంధించి పలు సమస్యల గురించి జిల్లా అధ్య క్షులకు వివరించారు. దానికి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ సాను కూలంగా స్పందిస్తూ... పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి న్యాయం జరుగు తుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటంపల్లి సాయినాథ్, నాగ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

04ATP14_04ATP14.qxd 14-07-2025 PM 11:08 Page 1



# ఈనెల 17న హెచ్ఎల్సీకి నీటి విడుదల

## - అధికారులతో ప్రభుత్వ విప్ కాలవ సమీక్ష

అనంతపురం, జులై 14 ప్రభాతవార్త బ్యూరో

తుంగభద్ర ప్రాజెక్టు నుండి ఈ నెల 17న తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని విడుదల చేసేలా తుంగభద్ర బోర్డుకు ఇండెంట్ పెట్టాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. హెచ్ఎల్సి లోకలైజేషన్ ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సోమవారం అనంతపురంలోని తన స్వగృహంలో సమీక్షించారు. ముఖ్యంగా 35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కాలువ మరమ్మతు పనులు, నీటి విడుదల అంశాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. మొదట్లో 500 క్యూసెక్కులతో ప్రారంభించి క్రమంగా పెంచుతూ వెళ్లాలన్నారు. ఆంధ్రా సరిహద్దుకు 18న తేదీ చేరుతాయని, ఈలోగా నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం లేకుండా కాలువను సంసిద్ధం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది అత్యవసర మరమ్మతు పనులకు రూ.35కోట్లు మంజూరు చేయించామన్నారు. కాలువ బలహీనగా ఉన్న ప్రాంతాల్లో బెడ్, సైడ్ లైనింగ్, శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిలు, అండర్ టర్నల్ ప్రాంతాల్లో కొత్త స్ట్రక్చర్స్ పనులు యుద్ధ ప్రతిపాదికన చేపట్టడం జరిగిందన్నారు. ఆయకట్టు సాగుకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, రేయింబవళ్లు కష్టపడి సకాలంలో అన్ని పనులు పూర్తి చేయించారన్నారు. పరివాహక ప్రాంతంలో ప్రస్తుత ఏడాది వర్షాలు ముందే వర్షాలు కురవడంతో తుంగభద్ర ప్రాజెక్టు త్వరగా నిండిందన్నారు. సాధారణంగా గత పదేళ్లలో జూలై నాల్గవ వారం, ఆ తరువాత నీటిని తీసుకోగా ప్రస్తుత ఏడాది వారం రోజుల ముందే తీసుకునే వెసు లుబాటు లభించి ఒదన్నారు. ఈ నెల 17న ప్రాజెక్ట్ వద్ద ఆంధ్రా వాటా నీటిని విడు దల చేస్తే 18న ఆంధ్రా సరిహద్దుకు వస్తాయని తెలిపారు. ఈలోగా అడ్డంగా ఉన్న మట్టి కుప్పలు, ఇత రత్ర అవాంత రాలన్నింటినీ పూర్తి గా తొలగించి శుభ్రం చేయా లన్నారు. నీటి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కాలవ ఆదేశించారు. సమీక్షలో లోకలైజేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పార్థసారథి, డిఈ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.



హెచ్ఎల్సి అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ

# మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై చర్యలు ఎక్కడి వరకు వచ్చాయి

## - అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, ఇప్పటికే జరుగుతున్న పరిస్థితి ఏంటి

## - మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం కలెక్టరేట్, జూలై 14 ప్రభాతవార్త

అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ స్థలాల ఆక్రమణపై వెంటనే నోటీసులు ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. సోమవారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, ఎస్ఈ చంద్రశేఖర్, పబ్లిక్ హెల్త్ ఆదినారాయణ, ఈఈ షాకీర్, డిఈ నరసింహులు, టౌన్ ప్లానింగ్ అధికారిణి శిరీష ఇతర అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ సమావేశంలో డంపింగ్ యార్డ్, మున్సిపల్ స్థలాల ఆక్రమణ, పరిశుభ్రత, నగరంలో అభివృద్ధికి పనుల వివరాలకు సంబంధించి నివేదికలు, ఇది వరకే అనుమతులు పొందిన పనులు ఎంత వరకు వచ్చాయన్న వాటి గురించి చర్చించారు. ముఖ్యంగా మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై ఇది వరకే వచ్చిన ఫిర్యాదుల మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఆరా తీశారు. గత ఐదేళ్లలో మున్సిపల్ స్థలాల కబ్జా జరిగినట్టు ఫిర్యాదులు వచ్చాయని ఇటువంటి వాటిపై సర్వేలు నిర్వహించాలన్నారు. ఎక్కడైతే స్థలాలు ఆక్రమ ణకు గురయ్యాయో వాటిని గుర్తించాలన్నారు. సంబంధిత స్థలాల్లో ఉన్న వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో చెత్తను క్లియర్ చేసే పనులు త్వరగా ప్రారంభించాలన్నారు. అక్టోబర్ 2 నాటికి చెత్త లేకుండా చేయాలని ఆదేశించారు. అలాగే నగరంలో ఇప్పటికే జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు ఎంతవరకు వచ్చాయన్నది తెలుసుకున్నారు. కొత్తగా చేపట్టాల్సిన వాటిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తాము కాలనీల్లో తిరుగుతున్నప్పుడు అక్కడక్కడ అపరిశుభ్రత కనిపిస్తోందని, శానిటేషన్ సిబ్బంది పని తీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సిబ్బంది పనితీరులో ఎక్కడా నిర్లక్ష్యం వుండకూడదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, జులై 14, ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని రాయల వారిపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన, చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేపడుతున్నామని చంద్రన్న పాలనలో అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి అజెండాగా పనిచేస్తున్నామని బాబా జయంతి ఉత్సవాలకు పుట్టపర్తి మున్సిపాలిటీకి నూతన శోభ తీసుకువస్తామని ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపడు తున్నట్లు తెలిపారు.

ప్రజలు కూడా కూటమి ప్రభుత్వం పట్ల సాను కూలంగా సం తోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించడానికి ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేప ట్టడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న టిడిపి కార్యకర్తల కుటుంబాలను ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి పరా మర్శించారు. అదేవిధంగా ఐ దవ వార్డ్‌లో ఎన్నో ఏళ్లగా తాగునీటితో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం నూతన బోర్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు బెస్త చలపతి, బీసీ గంగన్న, కన్వీనర్ బోయ రామాంజనేయులు, మాజీ ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ, దయ్యాల ఉమాపతి, యువ నా యకులు రామ్ లక్ష్మణులు, ఓబులేసు, పుల్లప్ప, గుట్లపల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



బోరును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

# సోలార్ ప్రాజెక్టు నియోజకవర్గానికి తలమానికం వంటిది.. ఎమ్మెల్యే రాజు

## ప్రతిరైతుకు ఏడాదికి రూ.31వేలు ఆదాయం - ప్రతి రెండేళ్లకు ఆదాయంపై 5శాతం రాయితీ అదనం - ఒప్పందం గడువు ముగిసేనాటికి ఎకరాకు రూ.65వేలు వరకు ఆదాయం - రైతులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుంది

మడకశిర టౌన్ జులై 14 ప్రభాతవార్త,

మడకశిర నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న 2వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు నియోజకవర్గానికి తల మానికం వంటిదని స్థానిక శాసనస భ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించిన వివరాలపై నియోజక వర్గ రైతులకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహి ంచారు. నియోజ కవర్గంలోని బుల్లసముద్రం హైవేకి ఆనుకుని ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి అవగాహన సదస్సు ను ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సదస్సుకు ఇండోసోల్ సంస్థ ప్రతిని ధులు, నియోజకవర్గ రైతులు హాజరయ్యారు. ఇండోసోల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పార్క్ విధా నాలు, దీనివల్ల రైతుల కు, రాష్ట్రా నికి కలిగే ప్రయోజనాలపై రైతులతో ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు చర్చించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం. ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు మాట్లాడుతూ: ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మడకశిర అభివృద్ధి కోసం ఎంతో సహాయసహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన మన ప్రాంతాన్ని అన్నివిధాలా ముందుకు తీసుకొచ్చేందుకు, మడకశిర నియోజకవర్గ ప్రజల జీవన విధానాన్ని మెరుగు పర్చేందుకు, ఆదాయాన్ని పెంచందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్ లు ఆలోచిస్తున్నారని వివరించారు. సోలార్ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన ఒక్కో రైతుకు ఎకరానికి ఏడాదికి ఎలాంటి పెట్టుబడి లేకుండా రూ.31వేలు ఆదాయం వస్తుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి రెండేళ్లకు అదనంగా 5శాతం రాయితీ లభిస్తుందని, దీని ప్రకారం ఒక్కో ఎకరాకు రూ.1,500 అదనంగా లభిస్తు ందని తెలిపారు. ఇలా అవగా హన పూర్తయ్యే సమయానికి ఒక్కో రైతుకు ఏడాదికి రూ.65వేలు వరకు అందుతుందని వారు వివరించారు. అంతేకాకుండా సోలార్ ప్రాజెక్టు వస్తే ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయన్నారు. రైతులకు, వారి భూములకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని, నియోజ కవర్గంలోని రైతులందరికీ ప్రయో జనం చేకూర్చడమే లక్ష్యంగా సోలార్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మె ల్యే పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, టీడీపీ మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



,రైతులకు సోలార్ పార్క్ ఏర్పాటుపై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



సోలార్ ప్రాజెక్ కు అవగాహన కు హాజరైన రైతులు, సోలర్ ప్రతినిధులు తదితరులు

# సుపరిపాలన అంటే ఎంటో తొలి ఏడాదిలోచూపించాం

## - ఆలమూరులో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

## - ప్రజా సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత

అనంతపురం రూరల్, జులై 14 ప్రభాతవార్త :

సుపరిపాలన అంటే ఏంటో తొలి ఏడాదిలోనే చూపించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే సునీ తకు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా కాలుస్తూ, పూల వర్షంతో గ్రామంలోకి స్వాగతం పలికారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఎవరికైనా పథకాలు అందాయా లేదా అని ఆరా తీశారు. అన్ని చోట్ల ప్రజలు తమకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్లు అందుతు న్నా యన్నారు. అయితే గ్రామంలో కొందరు భూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి ంచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీల్లో 90శాతంకి పైగా నెరవేర్చామని.. త్వరలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీ భవ పథకాలు అమలు చేస్తారన్నారు. గత ఐదేళ్లలో రాప్తాడు నియోజ కవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం మౌళిక వసతుల కల్పన కూడా లేదన్నారు. తొలి ఏడాదిలోనే రోడ్లు, డ్రైనేజీలు రికార్డు స్థాయిలో నిర్మించా మ న్నారు. ఇంకా కొన్ని చోట్ల ప్రతి పాదన లు ఉన్నాయని.. వాటిని కూడా త్వరలో నే చేపడుతామన్నా రు. రాష్ట్రంలో వైసీపీ చేసిన వినాశనం నుంచి రాష్ట్రం ఇప్పు డిప్పుడే కోలుకుంటో ందని.. ము ఖ్యమంత్రి చంద్రబాబు రా ష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళు_న్నారన్నా రు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తు న్నామని.. అలాగే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలు, కూలీల ఆకలి తీరుస్తు న్నారన్నారు. మరోవైపు ఆలమూరు పంచా యతీలో నిన్నటి వరకు సాంకేతిక కారణాలతో సుపరిపాలన కార్యక్రమం అనుకున్నంత ముందుకు సాగలేదన్నారు. ఇప్పుడు ఆ సమస్య పరిష్కారమైందని.. దీనిపై కేఎస్ ఎస్ లు, బూత్ ఇన్ ఛార్జిలు, యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జిలు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. నాలుగు రోజుల్లో వందశాతం పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ బూత్ లలో 60నుంచి 90శాతం పూర్తి చేశారన్నారు. ఇలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. పార్టీ ఇచ్చిన లక్షా న్ని మరో వారం రోజుల్లో చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



: ప్రజలకు తొలి అడుగు కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం.

# ప్రజాస్వామ్య పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం జూలై 14 ప్రబాతవార్త

ప్రజాస్వామ్య పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ఏడావులపర్తి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు -ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ గ్రామంలో ఏర్పాటుచేసిన గోకుషెడ్డ్‌ను ప్రారంబించారు. అనంతరం వారు మాట్లడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంబించారు. ఇందులో కూటమి ప్రభుత్వం ఏర్పాటైయి 13 నెలలు పూర్తి అయిన సందర్బంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడాని కే ఈ సుపరిపాలన కార్యక్రమం అన్నారు. గత 5 సంవత్సరా వైసీపీ ప్రభుత్వంలో కక్షపూరిత రాజకీయాలతో ప్రజలు విసుగెత్తారు. గ్రామ స్థాయిలో మౌళిక సదుపాయాలనుండి సంక్షేమ పథకాలవరకు అందించడం జరుగుతుంది. పెన్షన్ రూ,3000 నుండి 4000 వరకు, విలాంగులకు 6వేలనుండి 15వేలవరకు అందించడం జరుగుతందన్నారు. అనారోగ్యాల పాలైయిన వారికి సిఎం రిలీఫ్ పండ్ కింద ఆర్థిక సహాయం అందిచండ జ రుగుతుందన్నారు. తల్లికి వందనం ఇంటిలో ఎంతమంది చదువుకుంటే అంతమందికి పంపిణీచేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు గురించి పేరెన్స్ మీటింగ్ పెద్దఎత్తున ఏర్పాటుచేయడం జరిగింది. గత ప్రభుత్వంలో గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉన్నాది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాల్లో తాగునీరు సమస్యతీర్చమన్నారు. వాటితోపాటు రోడ్లు గుంతలు మయంగా ఉండేది వాటిని కూడ వేయడం జరుగుతుంది. బుక్కరాయ సముద్రం తహాశీల్దార్ కార్యాలయం నుండి సిద్దరాంపురం మీదుగా గూగూడు వరకు 19కిలో మీటర్ల 2 కోట్లతో రోడ్డు నిర్మాణం పనులు త్వొరలోనే చేఎడుతామన్నారు. దండువా రిపల్లి గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది చెరువు లోక్‌లైజేషన్ కొరకు ప్రతిపా దనలు పంపాం వచ్చేఏ డాదికి నీరు అందిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత, ఎపిఓ సుజాత, టిడిపి నాయకులు దండువారిపల్లి ఆదినారాయణ, పసుపుల శ్రీరామిరెడ్డి, జొన్నరామయ్య, అగ్రహారం రాము, గోవిందురెడ్డి, మల్లికార్జునరెడ్డి, నీలారెడ్డి పల్లి గంగాధర్, బుల్లే నారాయణస్వామి, బండి బాలు, గొట్లూరు నరేష్, కూటమి నాయకులు జిరాక్స్ ఎర్రిస్వామి, మునిరాజ్, ముని, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గోకులషెడ్డ్‌ను ప్రారంఇస్తున్న ఎమ్మెల్యే శ్రావణీశ్రీ

# ప్రజా సమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జులై 14 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిశీలించి పారదర్శకంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి ప్రజలు హాజరై 800 అర్జీలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ మలోల, స్పెషల్ కలెక్టర్లు మల్లికార్జున, ఆనంద్, తిప్పేనాయక్, ఎఫ్ఎస్ఓ రామకృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఉమా మహేశ్వరమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుడు ఇచ్చిన అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధ్య తగా ప్రతి ఒక్క అధికారి నాణ్యతతో పారదర్శ కంగా వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నా రు. ఫిర్యాదు వేగవంతంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ పలు అంశాలపై సమీక్షిస్తూ ముఖ్యంగా జిల్లాలో అక్కడక్కడ తాగునీటి సమస్యలు వున్నట్లు గుర్తించడం జరిగిందని, గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అక్కడక్కడ త్రాగు నీటి సమస్య ఉన్న గ్రామాల్లో స్థానిక ప్రజల భాగస్వామ్యంతో "సేవ్ వాటర్ యూజ్ వాటర్" అనే వినూత్న కార్యక్రమం ద్వారా పబ్లిక్ ట్యాప్స్, బోర్ వెల్స్ వద్ద వృధా నీటిని భూమిలో ఇంకింప చేయడానికి వీలుగా సోక్ పిట్స్, వర్షపు నీటి నిల్వ కోసం ఫారంఫండ్స్‌ను ఉపాధి హామీ పథకం ద్వారా పెద్దఎత్తున చేపట్టాలని డ్వామా, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బడి బయట పిల్లలు వుండకుండా ఏదో ఒక పాఠశాలలో ఆయా తరగతుల్లో పిల్లలు చదివే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కూడేరు మండలం గొట్కూరు వద్ద బెరాకా ఆశ్రమం స్థలాన్ని కొంతమంది ఆక్రమించారని పలువురు వృద్ధులు ఆశ్రమ నిర్వాహకులు కలెక్టర్‌దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వాస్తవ స్థితిగతులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**6 సంవత్సరాల పెండింగ్ సమస్యకు పిజిఆర్ఎస్‌లో పరిష్కారం : - జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ కుటుంబం** 1971లో రిటైర్ అయిన గుంతకల్లు మాజీ సైనికుడు జి.మహమూద్‌కు ప్రభుత్వం ఇచ్చిన 5 ఎకరాల భూమిని కబ్జాదారుల నుండి విడిపించి, చుక్కల భూమి రికార్డుల్లో తొలిగించి, ఎన్ఓసి జారీ చేసి తమ అర్జీకి సత్వరమే పరిష్కారం చూపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ లో క్యూలో అర్జీదారులతో పాటు నిలబడి కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞత పూర్వకంగా శాలువా, పూలమాలతో సత్కరించి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాజీ సైనికుడు జి.మహమూద్ కుమార్తెలు జి.హబీబున్నీసా బేగం, జి.సాహెబా బేగం, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, జూలై 14 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఏవైనా సాంకేతిక కారణాల వల్ల అందక పోతే అధికారులు దృష్టి సారించి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమ వారం 2, 19వ వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మమేకమై కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్లను 3 వేల నుండి ఒకేసారి 4 వేలకు పెంచి ఇవ్వడం జరుగుతోందన్నారు. అలాగే దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులకు 6 వేలు, కిడ్నీ, తలసేమియా బాధితులకు 10 వేలు, పూర్తి వైకల్యం వున్న వారికి 15 వేలు అందచేస్తున్నామన్నారు. ప్రధానంగా మహిళలకు దీపం-2 పథకం కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం అమలు చేశామన్నారు. ఆగస్టు నెలలో మహి ళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు బోయ గుణశేఖర్, నాయకులు బండారు ఆనంద్, కెసి హరి కుమార్, తలారి మస్తానప్ప, 2వ వార్డు ఇన్‌చార్జ్ సాయి, నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు ఆనంద్‌రెడ్డి, నాయకులు అంజి, ముక్కన్న గారి రామాంజనేయులు, ఫజులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

# అభివృద్ధి.. సంక్షేమం.. తేదేపాతోనే సాధ్యం

## - సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జులై 14 ప్రభాతవార్త

అభివృద్ధి..సంక్షేమం.. తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 27వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నిర్వహించారు. ఎమ్మెల్యే వార్డుల్లోకి ప్రవేశించగానే ఆ వార్డు ప్రజలు పూల వర్షం కురిపిస్తూ బాణా సంచాలు పేల్చుతూ మహిళలు హారతులతో స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఏడాదిపాలనలో సూపర్ సిక్స్ అమలు చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాం న్నారు. అర్హులై అందని వారిని గుర్తించి పథకాలు అందేలా చూస్తున్నార న్నారు. నిర్మాణాత్మకంగా సంక్షేమం, అభివృద్ధి అమలు చేయడంలో, సమస్య లను గుర్తించి పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ముందుకు పోతోం దన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ ని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వందే అన్నారు. కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీ ని ప్రకటించి 16, 700 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. గతంలో జగన్ పాలన చూసి రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు పెట్టుబడి దారులు ఎవరు ముందుకు వచ్చే వారు కాదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి జగన్ పేరు చెబితే పెట్టుబడి దారులు పెట్టుబడులు పెట్టడానికి భయపడు తున్నారన్నారు. తిరిగి రాక్షస పాలన వస్తే తమ పరిస్థితి ఏంటని సందిగ్దంలో పడుతున్నారన్నారు. జగన్ అనే భూతాన్ని త్వరలోనే మద్యం సీసాలో బంధించబోతున్నామని మద్యం కుంభకోణంలో కూరుకుపోయిన జగన్ భయటికి వచ్చే ప్రసక్తే లేదన్నారు. కదిరి నియోజ కవర్గంలో హంద్రీనీవా కాలువ ద్వారా ప్రతి చెరువును నింపి చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల పేరుతో వైసిపి నాయకులు పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా దందా చేసి అమ్ముకున్నట్లు పేర్కొన్నారు. వైసిపి పాలన లో దివాలాగా మారిన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడపాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రదానిమోదీతో మాట్లాడి రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడంతోపాటు అమరావతిని పూర్తి చేయడంతో పాటు, పోల వరానికి అత్యధిక నిధులు తీసుకురావడంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధిపతం లో దూసు కుపోతోందన్నారు. ఏడాదిపాలనలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగు తుంటే వైసిపి నెగిటివ్ మైండ్ సెట్‌తో జగన్ క్యూ ఆర్ కోడ్ పేరుతో ప్రజల్లోకి వెళ్లాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. వైసిపి నాయకులు ప్రజల్లోకి వెళ్తే తరిమి కొట్టే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కదిరి నియోజ కవర్గంకు చెం దిన వైసిపి నాయకులు మద్యం, మెడికల్ కుంభ కోణాల్లో ఇరుక్కున్నా రని, వచ్చే రోజుల్లో జైలుకు పోయేది ఖాయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ సిపికి అభ్యర్థుల కొరత ఉందని, జగన్ ఎవరినో ఒక్కరిని ముందు పెట్టి నడిపించా లన్న ఆలోచన ఆ పార్టీ నాయకులకు వచ్చిందన్నారు. చంద్రబాబు దగ్గర టిడిపిలో క్రమశిక్షణతో కూడుకున్న రాజకీయాలు నేర్చు కున్న తమకు ఆయన ఆలోచనలకు అనుగుణంగా ప్రజా శ్రేయస్సు, సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి ధేయంగా కృషి చేస్తామన్నారు. పేర్నేని నాని పిచ్చెక్కి మాట్లాడుతున్నారని, కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి వైసిపి నాయకులు ఓర్వలేక విష సంస్కృతికి తెరలేపారన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు తోనే వైసిపిని పాతాళానికి తొక్కేస్తు ందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సుపరిపాలన తొలి అడుగులో వార్డుల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్



ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రా లను ప్రజలకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

## - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ

అనంతపురం కలెక్టరేట్, జులై 14 ప్రభాతవార్త

మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గద్దం సుబ్రహ్మణ్యం నివాసంలో మాజీ సైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మాజీ సైనికల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు షేకన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మాజీ సైనికులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. ఇళ్ల స్థలాలు, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతంలోని నిర్ణయం తీసుకుందని కానీ అది ఇప్పటికీ అమలు కాలేదన్నారు. భూ సమస్యలు, వ్యక్తిగత, గన్ లైసెన్స్ సమస్యలు, నూతనంగా రిటైర్డ్ అయిన సైనికుల కోసం భూ కేటాయింపుల సమస్యల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు గురించి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి అమలయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ స్థాయిలో జరగాల్సిన వాటి గురించి కచ్చితంగా అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి గద్దం సుబ్రహ్మణ్యం అనంతపురం జిల్లా మాజీ సంక్షేమ సంఘానికి లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వికె రంగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మినారా యణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, కోశాధికారి తిమ్మారెడ్డి, మహమ్మద్ ఈర్షద్, శివశంకర్, బాలనాగప్పతో పాటు పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన మాజీ సైనికులు